TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 16.08.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో 135 వ చర్చా **"ప్రముఖ ఇంజనీర్ మరియు తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ ఆర్.విద్యాసాగర్ రావు గారితో ముఖాముఖి"** కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రతివారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైపు చూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పుణర్‌నిర్మాణం కోసం, బంగారు తెలంగాణ కోసం పని చేస్తుంది. అయితే నీటి పారుదల రంగ నిపుణులుగా మేం హరిత తెలంగాణ కోసం ప్రయత్నం చేస్తున్నాం. ఇది పూర్తయితే బంగారు తెలంగాణ తయారవుతుంది. ఇప్పుడున్న పరిస్థితిలో మనం ఏ ప్రయత్నం చేసినా కేంద్ర ప్రభుత్వ అనుమతులు అవసరమవుతున్నాయి.

రాజోళి బండలో చాలా అన్యాయం జరిగింది. ఆర్‌డిఎస్, కెసి కెనాల్ సమానమైన నీటి పంపకాలు చేస్తే ఈ రోజు అవి ఎక్కడ ఉన్నాయో చూస్తే ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం అవుతుంది. పైన కర్ణాటక వాళ్ళు ఆపుతున్నారు అనే పేరుమీద తెలంగాణకు పూర్తిగా అన్యాయం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పులను సైతం లెక్కచేయని వాళ్ళు కర్నూలు వాళ్ళు ఏం చేసేది లేక ధర్నాలు చేసి పోట్లాడుతూనే ఉన్నాం కానీ ఇవాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ఇదే పరిస్థితి. ఇపుడు వాళ్ళకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంది. ఇది తెలంగాణ వారి నిస్సహాయత. మిగులు జలాలకై నిర్మించిన 71 ప్రాజెక్టులలో 77 టిఎంసి లు తెలంగాణకు కేటాయించి మిగతా మొత్తం ఆంధ్రకు కేటాయించారు. కృష్ణ బేసిన్‌లో హైద్రాబాద్ ఉంటుంది. కానీ కృష్ణా నీరు మొదట మద్రాసుకు ఇచ్చిన తర్వాత హైద్రాబాద్‌కు ఇవ్వాలి. ఇదెక్కడి అన్యాయం? ఎవరికి చెప్పినా నవ్వుతారు. ఇదీ మన పరిస్థితి. ఎన్నిసార్లు ఎంతమంది ముఖ్యమంత్రులకు చెప్పినా సార్ అది అంతే అనేవారు తప్ప ఆలోచించలేదు. కృష్ణా డెల్టాకు నీరు ఇచ్చే విషయంలో కూడా ఇదే పరిస్థితి. తెలంగాణ ఇంజనీర్లు కూడా చాలా పొరపాట్లు చేశారు. దానివలన కూడా ఈ పరిస్థితి దాపురించించి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా తెలంగాణ ప్రాజెక్టులకు ఆంధ్ర నాయకులు రోజూ కేంద్రంతో చెవిలో జోరీగలా చేరి అడ్డుకుంటూనే ఉన్నారు. ఈరోజు ప్రాణహిత-చేవెళ్ళ ఆగిపోవడానికి ప్రధాన కారణం ఇప్పటికీ ఆంధ్ర నాయకులు అడ్డుకుంటున్నారు.

- పురాతన కాలం నుండి ఉన్న చెరువులు ఈరోజు ఏమయ్యాయో మనకు తెలుసు. కానీ మన ప్రభుత్వం వాటిని పునరుద్ధరించి మైనరు ఇరిగేషన్‌ను అభివృద్ధి చేసుకోవాలి. దీనికి కేంద్రం నిధులు కూడా లభ్యం అవుతాయి. కాబట్టి చెరువులను నిర్మించాలి.
- విత్తనాల ఉత్తత్తిని చేసుకోవాలి. సేంద్రీయ ఎరువులను ఏర్పాటు ఏర్పాటు చేసుకోవాలి.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా చెరువులను పూడికలు తీయించాలి.
- నెట్టంపాడు, కల్వకుర్తి, బీమా, జురాల ప్రాజెక్టులను పూర్తిచేయాలి.
- దుమ్ముగూడెం ప్రాజెక్టు విషయం కూడా పులిచింతల ఎంత బాధ కలిగిస్తుందో అంత బాధ కలిగిస్తుంది. తెలంగాణ ఛైర్మన్‌ఓస ఉండి కూడా తెలంగాణకు అన్యాయం జరిగేలా చేశారు. ఎందుకంటే కృష్ణా, గోదావరిలను కలపడం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి (అప్పటి ముఖ్యమంత్రులు) డ్రీమ్ ప్రాజెక్టు. దీనికోసం మొత్తం తెలంగాణ ఎడారిగా మార్చే ప్రయత్నం చేశారు. గోదావరి జిల్లాల్లో ఇంకా నికర జలాలు కూడా పూర్తిగా వాడుకోలేదు అని వివరిస్తూ, అన్యాయాన్ని ప్రశ్నిస్తూ భవిష్యత్‌లో జరిగే అనేక పథకాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో టిఆర్‌సి ఛైర్మన్ యం వేదకుమార్, ఇంజనీర్ రంగారెడ్డి, ఇంజనీర్ శ్యాం ప్రశాద్ రెడ్డి, ఇంజనీర్ రామకృష్ణారెడ్డి, పూజారి నర్సింగరావు, నాగరాజు, కిషన్‌రావు, వెంకటేష్, డి కృష్ణ, బాలకిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**టిఆర్‌సి**